




# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

శనివారం

04 ఏప్రిల్ 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## అమరావతి ఇక అన్‌స్టాపబుల్..
# ఇది చారిత్రాత్మకం.



- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది చారిత్రాత్మకం..
- ఈ చారిత్రక విజయం అమరావతి రైతులకు అంకితం..
- సుస్థిరతకు, రాష్ట్ర ప్రగతికి, అభివృద్ధికి ఇది ఒక కొత్త నాంది..
- ప్రధాని మోడీకి, అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు..
- ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ)బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు హర్షం..

అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. ఇది చారిత్రాత్మకం.. మోడీ, అమిత్‌షాకు హృదయపూర్వక ధన్యవాదాలు రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు, 2026' ఏకగ్రీవంగా ఆమోదం పొందటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు, వారి సంకల్పానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలు నేడు దేశ రాజధానిలో ప్రతిధ్వనించాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణకు నేను వ్యతిరేకం కాదు

- తెలంగాణ నా బ్రెయిన్ చైల్డ్
- ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలియచేస్తున్నా
- ఆ గౌరవాన్ని ఎప్పుడూ పోగొట్టుకోను

2లో



## తెలంగాణను దక్షిణ ఆసియా టెక్స్‌టైల్
# రాజధానిగా తీర్చుదిద్దుతాం..

### పర్యావరణ పరిరక్షణ దిశగా అభివృద్ధి చేస్తాం

- 2047 నాటికి దక్షిణాసియా వస్త్ర పరిశ్రమ రాజధానిగా తెలంగాణ
- ఇక్కడ వస్త్రోత్పత్తి పరిశ్రమ కాదు.. మనకు ఒక జీవనాధారం
- ప్రపంచానికి సరితూగే విధానాలు.. మానవ వనరులే బలం
- భారత్‌లో పత్తి ఉత్పత్తి, నాణ్యతలో అగ్రగామిగా తెలంగాణ
- హైటెక్స్‌లో ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో

హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. యువత, మహిళలను లక్ష్యంగా చేసుకొని సంప్రదాయ వస్త్రోత్పత్తికి ఆధునికతను

## గిరిజనుల ఏ ఒక్క హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు

- డెడ్ స్టోరేజీకి చేరిన జూరాల ప్రాజెక్టు
- కోయిల్ సాగర్ ఆయకట్టుకు నీటి కష్టాలు తీవ్రం
- నారాయణపూర్ నుంచి నీటి విడుదలకు ప్రభుత్వ ప్రయత్నాలు
- కర్ణాటకతో చర్చలు.. 5 టీఎంసీల కోసం విజ్ఞప్తి

2లో



## 365 రోజులున్నా ఫలితం శూన్యం

- బెంగాల్ ప్రజలకు మీరంటే ఇష్టం లేదు!
- అమిత్ షా ప్రకటనపై సీఎం మమత ఎద్దేవా
- మాల్దా ఘటన ఎంఐఎం కుట్ర అంటూ ఆరోపణ

2లో



## మీరు ఏకవచనంతో మాట్లాడొచ్చా

- నేను సీఐ పేరు ఎక్కడైనా ప్రస్తావించానా?
- మీరు పెట్టే అక్రమ కేసులు నిలబడతాయా?
- మీకు చేతనైతే ఆ విషయంపై స్పందించండి

2లో



# రాజ్యసభలో గొంతు నొక్కేశారు

- ఏడుగురు సభ్యులున్న మాకు 5 నిమిషాలు.. ఇద్దరున్న టీడీపీకి 15 నిమిషాలా?
- అమరావతిలో ప్రజాధనం లూటీ చేస్తున్నారు
- నిర్మాణాల పేరుతో నిలువు దోపిడీ.. చదరపు అడుగుకు రూ.14 వేలు ఖర్చా?
- రాజధాని రైతులు 29 వేల మందికి న్యాయం జరిగేలా బిల్లులో పెట్టాలి
- కెమెరా ఫోకస్‌లతో పబ్లిసిటీ స్టంట్లు.. దీనిపై విచారణ జరగాలి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

2లో





2లో

# ఆ చమురు నౌక చైనాకు మళ్లింది!

- 6 లక్షల బ్యారళ్లతో భారత్ బయల్దేరిన 'పింగ్ షున్'
- ఉన్నట్టుండి చైనాలోని డోంగ్‌యింగ్‌కు మళ్లిన వైనం
- చెల్లింపుల అంశమే కారణం కావచ్చని అనుమానాలు

# పాత పేరు.. కొత్త అజెండా!

- టీఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు
- ప్రొ. జయశంకర్ సిద్ధాంతాల ప్రకారం పని చేస్తాం
- పార్టీ ఆవిర్భావం తర్వాత భారీగా చేరికలుంటాయి
- నిద్రావస్థలో బీఆర్ఎస్.. ప్రథమ శత్రువు కాంగ్రెస్సే
- ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని ప్రభుత్వం అడ్డుకోవటం లేదు
- ప్రైవేటు టీచర్ల హక్కుల కోసం పోరాడుతాం: కవిత



# దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించాలి

**దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మీర్ పేట మాజీ కార్పొరేటర్లు**





బాలాపూర్, వార్త మిర్రర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ జిల్లెల్లగూడ చందనం చెరువు కట్టపై నిర్మించిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహం వద్ద ఆయన 99వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సిద్దాల భరత్ కురుమ (కురుమ సంఘం పెద్దలు) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు .ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప , సిద్ధాల పద్మ అంజయ్య , సిద్ధాల లార్డ్స్ బీరప్ప సిద్ధాల మౌనిక శ్రీశైలం పాల్గొని దొడ్డికొమరయ్య విగ్ర హానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అదేవిధంగా కులసంఘ నాయకులు మరియు సభ్యులు సిద్దాల జంగయ్య కురుమ, సిద్దాల అగమయ్య కురుమ , బొడ్డు మల్లేష్ కురుమ , సిద్దాల శ్రీనివాస్ కురుమ, చినింగి బాలరాజు కురుమ, అర్చన యాదగిరి కురుమ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన చూపిన పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అప్పటి నిజాం నిరంకుశ పాలనకు రైతాంగం పట్ల అరాచక వైఖరి కి గడీల పాలనను అంతమొందించడానికి తిరుగుబాటు చేసి అమరుడైన తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు



# మహనీయుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు నిజాం నిరంకుశ పాలనకు ఎదురటడ్డిన తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య అని ప్రశంసించారు. వెట్టి చాకిరి, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమరయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కురుమ సంఘం అధ్యక్షులు**

**డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**




## గిరిజనుల ఏ ఒక్క హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కేవలం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కొత్తపల్లిలో బావోజీ మహారాజ్‌ను దర్శించుకున్న ఆయన, అనంతరం గిరిజన సోదరులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. దశాబ్దాల కాలంగా గిరిజనులు కలలుగన్న "మా తండాలో మా రాజ్యం" నినాదాన్ని నిజం చేసింది కేసీఆర్ మాత్రమేనని హరీష్ రావు గుర్తు చేశారు. గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోని 3,100 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్య , ఉద్యోగాల్లో గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడం వల్ల నేడు వేలాది మంది గిరిజన బిడ్డలు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఉన్నత పదవుల్లో స్థిరపడుతున్నారని ఆయన వివరించారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించి, నిధులు కేటాయించి ఊరూరా ఘనంగా నిర్వహించేలా చేసింది తమ ప్రభుత్వమేనని హరీష్ రావు గర్వంగా చెప్పారు. కొత్తపల్లి ప్రాంతంలో రూ. 8 కోట్లతో బ్రిడ్జిని నిర్మించడంతో పాటు, రూ. 50 లక్షలతో బంజారా భవనాన్ని, బావోజీ మహారాజ్ దేవాలయ అభివృద్ధికి రూ. 80 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు ఆయన గుర్తు చేశారు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ 6 లక్షల ఎకరాలకు పట్టాలు పంపిణీ చేయడమే కాకుండా, వారికి రైతుబంధు, రైతుబీమా వంటి సౌకర్యాలను కల్పించారని హరీష్ రావు తెలిపారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో లంబాడాలకు కనీసం మంత్రి పదవి కూడా లేదని, గిరిజనులను కేవలం ఓట్ల కోసమే వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని కాంగ్రెస్ గాలికొదిలేసిందని, ఇచ్చిన హామీలన్నీ బుట్టదాఖలు అయ్యాయని ఆయన మండిపడ్డారు.

## 365 రోజులున్నా ఫలితం శూన్యం

గజోల్: అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్‌లో 15 రోజులుపాటు ఉంటానంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ప్రకటనపై సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో స్పందించారు. 'అమిత్ షా అన్నా, బీజేపీ అన్నా బెంగాల్ ప్రజలకు గిట్టదు. అందుకే అమిత్ షా ఇక్కడ 15 రోజులు కాదు..ఏకంగా 365 రోజులపాటు మకాం వేసినా ఎలాంటి ఫలితమూ ఉండదు'అంటూ వ్యాఖ్యానించారు. శుక్రవారం మాల్దా జిల్లా గజోల్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. మాల్దాలో సర్ దరఖాస్తుల పరిశీలనకు వెళ్లిన న్యాయాధికారులను 8 గంటలపాటు నిర్బంధంలో ఉంచిన ఘటనపై మమత స్పందిస్తూ.. బీజేపీ హైదరాబాద్ కోకిల ఈ కుట్రకు పథకం వేసిందంటూ పరోక్షంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇటీవల టీఎంసీ నుంచి వేరుపడి ఆమ్ జనతా ఉన్నయన్ పేరుతో పార్టీ పెట్టిన హుమాయూన్ కబీర్‌కు మద్దతు ప్రకటించిన ఎంఐఎం చీఫ్ ముస్లింల ఓట్లు చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన ఎంఐఎం, ఐఎస్ఎఫ్ కార్యకర్తలకు మాల్దా ఘటనలో ప్రమేయం ఉందన్నారు. ఇందులో కాంగ్రెస్ హస్తం కూడా ఉందని చెప్పారు. 'మాల్దా ఘటన బెంగాల్ పరువును మంటగలిపింది. ఈ ఘటనకు కారణం స్థానికులు కారు. వాళ్లకు ఇబ్బందులు ఉండే ఉండొచ్చు. బయటి వ్యక్తులే వారిని ఈ ఉచ్చులోకి లాగారు. హైదరాబాద్ నుంచి తమ మతానికి చెందిన కొందరిని వెంటేసుకు వచ్చిన ఒక బీజేపీ కోయిల దీని వెనుక ఉంది. పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న వారిని ఎయిర్‌పోర్టులో మా సీఐడీ బృందం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది'అని మమత తెలిపారు.

## మీరు ఏకవచనంతో మాట్లాడొచ్చా

తెలుగుదేశం ప్రభుత్వం దోపిడీ, అక్రమాలపై పోరాడే వారికి అండగా ఉండటమే తన ఉద్యోగం అని మాజీ మంత్రి పేర్ని నాని చెప్పారు. పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టిన వారిని నిలదీయడమే తన పని అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటా అని.. అన్యాయానికి గుర్రైనోడే ప్రశ్నిస్తాడన్నారు. రాజకీయాల్లో చెడిపోయిన వారి లాగే పోలీసుల్లోనూ కొందరు చెడిపోయారని విమర్శించారు. యూనిఫాం వేసుకుని కూడా కొందరు బార్లలో మందు తాగుతున్నారని మండిపడ్డారు. కృష్ణా జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు జైపాల్‌పై పేర్ని నాని ఫైర్ అయ్యారు. 'మీరు ఏకవచనంతో మాట్లాడొచ్చా. తండ్రి వయసుంటే ఏం పీక్కుంటారో పీక్కోండి సీఐ అనొచ్చా. గత వైసీపీ ప్రభుత్వంలో మచిలీపట్నంలో సీఐ పరమేశ్వర్ ఎప్పుడు పనిచేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏ పేదవాడి ఇంటిని మేం కొట్టించాం. మేం ఏ పేదవాడి ఇంటిని కూలగొడుతుంటే.. ఈ సీఐ వచ్చి బందోబస్తు ఇచ్చారు. వయసులో పెద్ద వారైనంత మాత్రాన ఏకవచనంతో సంభోదిస్తారా?. నువ్వు నువ్వు మీరు అనొచ్చు.. మేం అనకూడదా?. నేను పోలీసుల గురించే మాట్లాడానని మీకు మీరు అన్వయించుకోవడమేనా?. గుమ్మడికాయ దొంగలు ఎవరంటే మీరు భుజాలు తడుముకోవడం దేనికి. నేను సీఐ పేరు ఎక్కడైనా ప్రస్తావించానా?. పంపుల దగ్గర తగాదాలతో మీకేం సంబంధం. మీరు పెట్టే అక్రమ కేసులు నిలబడతాయా?. కంకిపాడులో పేకాట ఆడిస్తున్నందుకు పరమేశ్వర్ సస్పెండ్ అయ్యాడు. మీకు చేతనైతే ఆ విషయంపై స్పందించండి' అని పేర్ని నాని ఫైర్ అయ్యారు.

## రాజ్యసభలో గొంతు నొక్కేశారు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు2026పై రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా వైఎస్సార్‌సీపీ గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని, ఉద్దేశపూర్వకంగానే తమకు తక్కువ సమయం కేటాయించారని ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి చెప్పారు.ఆచరణ సాధ్యం కాని రీతిలో ప్రజలకు భ్రమలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నందున అక్కడ జరుగుతున్న అవినీతిని, లోపభూయిష్టమైన బిల్లును మాత్రమే వ్యతిరేకిస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. రాజ్యసభలో జరిగిన పక్షపాత వైఖరిపై ఆయన పార్టీ లోక్‌సభాపక్ష నేత, ఎంపీ పి.వి.మిథున్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ మద్దిల గురుమూర్తి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, గొల్ల బాబూరావుతో కలిసి ఢిల్లీలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజ్యసభ ఛైర్మన్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను వివరించారు. సభలో జరిగిన వివక్ష, అమరావతి నిర్మాణంలో జరుగుతున్న ప్రజాధనం లూటీని తీవ్రస్థాయిలో ఎండగట్టారు.

## పాత పేరు.. కొత్త అజెండా!

తాను స్థాపించనున్న పార్టీకి పాత పేరు, కొత్త అజెండా ఉంటుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఖాళీగా ఉందని.. దాన్ని ఎవరైనా వాడుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేకంగా ఒక టీమ్ పని చేస్తోందని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో మీడియాతో కవిత ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త ఎవరూ లేరంటూ.. ఎన్నికల వ్యూహాకర్త ప్రశాంత్ కిశోర్‌తో ఒప్పందాలు చేసుకునే పార్టీలపై పరోక్షంగా చెణుకులు విసిరారు. ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల ప్రకారం తమ పార్టీ నడుస్తుందన్నారు. ఆవిర్భావ సభకు ఇతర పార్టీల నేతలను ఆహ్వానించడం లేదని, వేదికపైనే తమ అజెండా చెబుతామని, యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని కవిత వెల్లడించారు. ఎజెండా తెలియజేసిన తర్వాత పెద్దఎత్తున చేరికలు ఉంటాయని, విదేశాల్లో ఉంటున్న తెలంగాణ బిడ్డలు కూడా పార్టీలో చేరతామంటున్నారని తెలిపారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ తమకు గొప్ప అవకాశమని చెబుతూ.. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలు మహిళలకు రిజర్వు అయితే వాటిలో ఒకదాన్నించి పోటీ చేస్తానని చెప్పారు. బీఆర్ఎస్ నిద్రావస్థలో ఉందని, తమకు ప్రథమ శత్రువు కాంగ్రెస్సేనని.. తమ పోరాటం ఆ పార్టీపైనే ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌ను ఆగం చేయాలని చూస్తున్నారని, అసలు సిటీని చంపకుంటే చాలని కవిత అన్నారు. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంచేసి ఆ పార్టీని ఓడించారని.. ప్రస్తుతం కేరళలో ప్రచారం చేస్తున్నారని, అక్కడా కాంగ్రెస్‌ను ఓడిస్తారని ఎద్దేవా చేశారు. అమరావతి బిల్లు సందర్భంగా భద్రాచలం ఐదు గ్రామాల గురించి పార్లమెంటులో తెలంగాణ ఎంపీలు ప్రస్తావించాల్సి ఉండాల్సిందని, కానీ వారు పట్టించుకోలేదన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల నియంత్రణలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. ప్రస్తుతం ఏం చర్యలు తీసుకున్నారని కవిత ప్రశ్నించారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి ఫీజుల నియంత్రణ చట్టం ఎందుకు తీసుకురాలేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యాకమిషన్ అతి చెత్త నివేదిక ఇచ్చిందని.. ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలనే సిఫారసు తప్ప దాంట్లో ఆమోద యోగ్యమైనది మరేదీ లేదని విమర్శించారు.

## ఆ చమురు నౌక చైనాకు మళ్లింది!

న్యూఢిల్లీ: 6 లక్షల బ్యారెళ్ల ఇరాన్ చమురుతో భారత్‌కేసి బయల్దేరిన పింగ్ షున్ అనే నౌక తన ప్రయాణ దిశను ఉన్నట్టుండి చైనా వైపు మార్చుకుంది! ముందుగా నిర్దేశించిన మేరకు ఈ చమురు నౌక గుజరాత్‌లోని వదినార్ రేవుకు చేరాల్సి ఉంది. మూడు రోజులుగా నౌక ప్రయాణం వదినార్ వైపే సాగింది. అక్కడికి కొద్ది దూరంలో ఉండగా శుక్రవారం ఉన్నట్టుండి చైనాలోని డోంగ్‌యింగ్ కేసి మళ్లినట్టు నౌకల ప్రయాణాన్ని గమనించే 'కోలా డేటా'పేర్కొంది. పింగ్ షున్ తాజాగా తన గమ్యస్థానాన్ని డోంగ్‌యింగ్‌గానే చూపుతున్నట్టు తెలిపింది. ఈ నౌక గనక భారత్ చేరితే ఏడేళ్ల అనంతరం ఇరాన్ నుంచి మన దేశానికి తొలిసారి చమురు దిగుమతి జరిగేది. ఈ నౌకలోని చమురు తాలూకు క్రయ, విక్రయదార్ల వివరాలు వెల్లడి కాలేదు. ఎస్వాతిని దేశపు జెండాతో కూడిన ఈ చమురు నౌక ఈ వారం మొదట్లో భారత్‌కు బయల్దేరింది. ఇప్పుడిలా సముద్ర మధ్యంలో ఉన్నట్టుండి చైనా వైపు ఎందుకు మళ్లిందన్నది తెలియాల్సి ఉంది. బహుశా చెల్లింపుల అంశమే దీనికి ప్రధాన కారణమై ఉంటుందని కోలా అభిప్రాయపడింది. "చమురు చెల్లింపులకు సరఫరా కంపెనీలు గతంలో కనీసం 30 నుంచి 60 రోజుల గడువిచ్చేవి. కానీ పశ్చిమాసియా యుద్ధం వల్ల చమురు సరఫరా పూర్తిగా అడుగంటి డిమాండ్ చుక్కలనంటింది. దాంతో కంపెనీలు తక్షణ చెల్లింపులను డిమాండ్ చేస్తున్నాయి. అందుకు ముందుకొచ్చే దేశాలకే పెద్దపీట వేస్తున్నాయి"అని పేర్కొంది. ఇరాన్ చము రును సరఫరా చేస్తోందంటూ పింగ్ షున్ నౌకపై 2025లో అమెరికా నిషేధం విధించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ నుంచి చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు ఎత్తేయడం తెలిసిందే. దాంతో ఇప్పటికే సముద్రంలో ఉన్న ఇరాన్ చమురు నౌకలపై మన చమురు కంపెనీలన్నీ జల్లెడ పడుతున్నాయి. ఆ క్రమంలోనే పింగ్ షున్ ఇరాన్ చమురుతో భారత్‌కేసి బయల్దేరి తాజాగా ఉన్నట్టుండి చైనా బాట పట్టింది. అయితే, చెల్లింపు సంబంధిత అంశాలు కొలిక్కి వచ్చే పక్షంలో ఈ నౌక భారత్‌కే వచ్చే అవకాశాలూ లేకపోలేదని 'కోలా'లో ప్రధాన పరిశోధకునిగా పని చేస్తున్న సుమిత్ రిటోలియా చెప్పుకొచ్చారు. చమురు కొనుగోళ్ల కోసం ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ముమ్మర పోటీకి ఈ ఉదంతం తాజా నిదర్శనమన్నారు.



## చైత్ర మాసం పాడ్యమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

### - అమ్మ వారికి ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 3

జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 03.04.2026, మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి, వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వడ్లగట్ట స్వాతి, గాల్లిపెల్లి సుజాత, మాధురి, సన్నిహిత, జమున, హర్షిణి, శ్రీ కీర్తన, వసుంధర, విన్నాత్రి గంగవ్వ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## కిక్ బాక్సింగ్ లో ప్రతిభ కనబర్చిన రాయికల్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 3


జగిత్యాల పట్టణంలో వాకో ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించబడిన జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ 2026-27లో కోచ్ కనుక ప్రభాకర్ వద్ద శిక్షణ పొందిన రాయికల్ కి చెందిన 23మంది విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. బొమ్మకంటి ఋగ్వేద్, కడకుంట్ల సాత్విక్, మీసరి పటేల్, చిలువేరి సమన్వి, అశ్వితనందలకు బంగారు పతకాలు...బొమ్మకంటి శ్రీయాన్, రాజారపు శివాని, రాజారపు నిత్యశ్రీ, అక్కపెల్లి అన్విత్ రెడ్డి, వేల్పుల ప్రహర్షిత, కనుక వికాన్షిలకు రజత పతకాలు... గంట్యాల హర్షిత్, బూర్గుల శ్రీకృతి, బండపల్లి ధన్యశ్రీ, బండపల్లి మనిరుద్, తాటిపాముల హార్థికసాయి, స్తంభం పావని, పడకంటి జాహ్నవి కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పతకాలతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు మోర సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వశాంతి పాఠశాలలో ఎల్.ఎల్.సి ఆక్టివిటీ ప్రోగ్రాం(లెరనర్స్ ఎల్.ఈ.డి కాన్ఫరెన్స్ -II 2026)

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 3

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ఆక్టివిటీ ప్రోగ్రాం(లెరనర్స్ ఎల్.ఈ.డి కాన్ఫరెన్స్ -×× 2026) ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థినీ విద్యార్థులందరూ ఇంగ్లీష్, హిందీ, ఈ.వి.ఎస్ సబ్జెక్టుల పరంగా వివిధ రకాల స్టడీ పరమైన ఎగ్జిబిట్స్ కొన్ని ఆకర్షణీయమైన వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించడం జరిగింది. ఇట్టి ఎల్.ఎల్.సి -×× 2026లో అనేక మంది పేరెంట్స్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్, పేరెంట్స్ పిల్లల ద్వారా ఆయా ఎగ్జిబిట్స్ యొక్క వర్కింగ్ ప్రొసీజర్ (అవి పనిచేయు విధానాన్ని) అడిగి తెలుసుకొని ఆకర్షితులై విద్యార్థుల క్రియేటివిటి టాలెంట్ ను ఎంతో ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి ఎల్.ఎల్.సి ఆక్టివిటీస్ ద్వారా పిల్లలు తమ సృజనాత్మకత శక్తిని పెంపొందించుకునే అవకాశం ఉంటుంది గనుక పిల్లలు వీటిపై దృష్టి సారించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, వెంకటేష్, షారు, మంజుల, సంజన, రజిత, స్రవంతి, సౌజన్య, నిహారిక, కవిత, అనూష,సాయి హర్ష తదితరులు పాల్గొన్నారు.




## ఊర్కొండపేటలో ఘనంగా శివాజీ వర్ధంతి వేడుకలు

### - గ్రామ ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు

కల్వకుర్తి ఊర్కొండ, ఏప్రిల్ 03 వార్త మిర్రర్ ప్రతినిధి:-

ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలను గ్రామస్థులు, యువత అత్యంత ఘనంగా నిర్వహించారు.శుక్రవారం శివాజీ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఉప సర్పంచ్ రేపాని శ్రీనివాసులు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిని మరియు స్వరాజ్యాన్ని రక్షించిన మహానుభావుడు శివాజీ మహారాజ్ అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శివాజీ.. జై భవాని" అంటూ నినాదాలు చేశారు.ఈ వేడుకల్లో రామాంజనేయులు, హనుమంతు, శంకర్, ప్రవీణ్ రెడ్డి, ప్రసాద్, శివుడు, శ్రీకాంత్, శివ పండు, సత్తి శివాజీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తట్లావాయి రామాలయం లో ఘనంగా రథోత్సవం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామ పరిధిలో ఉన్న అటవీ ప్రాంతంలోని గుట్టపై ఉన్న చారిత్రక రామాలయంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం భక్తులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తాట్లవాయి రామాలయం గుట్ట క్రింద జరిగే రథోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణోత్తముల వేదమంత్రాల సాక్షిగా శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను అశ్వా శావా పై భక్తులు భజనలతో ఆలయ నుండి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి రథం పై శ్రీరాముల వారి సకుటుంబ ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ రథోత్సవం నిర్వహించగా భక్తులు తాట్లవాయి రామస్వామి గోవిందా అనే నామస్మరణతో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల, నిర్మల్, కరీంనగర్ మంచిర్యాల్ తదితర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ మారుపాక నారాయణ, పండితులు శ్యామ్ సుందర్ ఆచార్యులు, రంగా ఆచార్యులు, ధృవ చార్యులు , మురళి ఆచార్యులు, మనోహర ఆచార్యులు, మదన్మోహన్ ఆచార్యులు, మాజీ సర్పంచ్ కొసరి మహేష్, పాలకవర్గం రాజోళ్ళ లాహిరి మహిపాల్, చుక్క పెద్దులు, యమశ్రీ, వేంకటి, సురేష్, గంగాధర్ తదితర గ్రామల ప్రజా ప్రతినిధులు ,వేలాది భక్తులు పాల్గొన్నారు.

# క్రీడా వేడుకకు రాష్ట్ర గవర్నర్ అతిథి



కల్వకుర్తి ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డీకే అరుణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్లో నిర్వహించనున్న "ఖేల్ సంసద్ మహోత్సవ్" ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని గవర్నర్ను ఆహ్వానించారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న ఈ క్రీడా మహోత్సవం నిర్వహణ, కార్యక్రమాల వివరాలను డీకే అరుణ గవర్నర్కు తెలియజేశారు.ఈ ఆహ్వానానికి గవర్నర్ సానుకూలంగా స్పందించి, ఏప్రిల్ 24న పాలమూరు వేదికగా జరిగే ముగింపు వేడుకకు హాజరవుతానని తెలిపారు.ఈ భేటీలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి,సంసద్ ఖేల్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి కార్పొరేటర్ పాలమూరు బాల్ రెడ్డి, నారాయణపేట్ఇంచార్జ్ పాల్గొన్నారు.

# సలేశ్వరం సౌకర్యాలు పెంచి, జాతర రోజులు పొడగించాలి


### - మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



కల్వకుర్తి ఏప్రిల్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- అమరనాథ్ యాత్రగా పిలువబడే అత్యంత మహిమాన్విత క్షేత్రమైన మరో అమరనాథ్ యాత్రగా పిలవబడే సలేశ్వరం జాతరను మరో రెండు రోజులు పొడగించాలని జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని శుక్రవారం పత్రిక మఖంగా కోరారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు,తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శణార్థం వస్తుంటారని అన్నారు.. భక్తుల రద్దీ ఎక్కువ కావడం, రోజులు తక్కువ ఉండడంతో స్వామివారిని దర్శంచుకోలేక, వెనుదిరుగుతున్నారన్నారు. మూగజీవాలకు, పర్యావరణ ప్రకృతికి విఘాతం కలుగకుండ అందరు భక్తులు దర్శించుకునేలా చూడాలని, అలాగే ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి వచ్చిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం బాదకరమని, గతంలో కూడా శ్రీశైలం పుణ్యక్షేత్రంలో, కేరళలోని అయ్యప్పస్వామి క్షేత్రంలో భక్తులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం బాధాకరమన్నారు. భక్తులకు సరైన వసతులు కల్పించి, వారికి ఇబ్బందులు కలుగకుండ అద్యాత్మికతను అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని, భక్తులు కంట్రోల్ కావడం లేదని లాఠీచార్చి చేయడం ఎంటని ప్రశ్నించారు. గతంలో ఈ యాత్ర 9 రోజులు, ఆ తర్వాత 5 రోజులు, ఇప్పుడు 3 రోజులకు కుదించడం భక్తుల మనోభావాలకు ఇబ్బందులు కలిగించడమేనని అన్నారు. అలాగే ఫారెస్టు అధికారులు ఒక్కో వాహనం నుండి 500 రూపాయలు టోల్ ఫీజు వసూళ్లు చేశారని, భక్తుల దగ్గర ఒక్కొక్కరికి 30 రూపాయలు వసూలు చేశారని, కానీ సౌకార్యాలు మాత్రం గతంలో మాదిరిగానే ఉన్నాయని. అభివృద్ధి లేదన్నారు. ఆలయాల దగ్గర భక్తుల మనోభావాలకు ఇబ్బం దులు కలిగిస్తే చూస్తు ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సలేశ్వరం జతరను మరో రెండు రోజులు పొడిగించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన పత్రిక ముఖంగా కోరారు.

# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం

### ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 03

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బోనకుర్తి సునీత-హరికృష్ణ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బోనకుర్తి సునీత-హరికృష్ణలు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్నారన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఊదరి శ్రీనువాస్, ఐతరాజు లింగస్వామి శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ కొండల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి నర్సింహ, డాకొజీ సతీష్ వల్లబోతు నరేష్, సురేష్, జంగం సందీప్ బత్తుల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# జాకీ ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను ప్రారంభించిన

### మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్





చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 3( వార్తా మిర్రర్ )

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని భాస్కర్ టాకీస్ పక్కన జాకీ ఎక్స్ క్లూజివ్ స్టోర్ ను శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తన చేతుల మీదగా ప్రారంభించారు. షాపు యజమానులు టి శంకర్ - కుమారి దంపతులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వినియోగదారులను ఉద్దేశించి పి శంకర్ మాట్లాడుతూ..ఈ స్టోర్, యువత మరియు స్టైల్ పట్ల శ్రద్ధ వహించే వారిని ఆకట్టుకునేలా రూపొందించిన ఆధునిక జాకీ ఎక్స్ క్లూజివ్ స్టోర్ కలిగి ఉందని అన్నారు. పురుషులు, మహిళలు మరియు పిల్లల కోసం విస్తృత శ్రేణి దుస్తులు మరియు లోదుస్తులను అందిస్తుందని తెలియజేశారు. వినియోగదారులకు సరసమైన ధరలకే అందిస్తున్నామని తెలియజేశారు. జాకీ 1876లో స్థాపించడం జరిగిందని, జాకీ అనేదే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, బత్తుల వాణి విప్లవ్ గౌడ్, బుడ్డ సురేష్, ప్రముఖ వ్యాపారవేత్త మంచి కంటి భాస్కర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్పునూరి నరసింహ గౌడ్, పబ్బు శ్రీకాంత్ గోషిక నరసింహ, తదితరులు పాల్గొన్నారు..



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్టు వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి వివరాలను సేకరించారు.



# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌ఈడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ. 4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశీ- ఱఎం.ఎశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.





# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..


సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి హానికరమంటున్నారు. శరీరంలో ఎసిడిటీని కలిగిస్తుందని చెబుతున్నారు.



# ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పొంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.